**Eenadu**

# 'గ్రూప్స్' పాత పద్ధతిలోనే నిర్వహించాలి

## నిరుద్యోగ సంఘాల డిమాండ్

**ఈనాడు, హైదరాబాద్:** ఏపీపీఎస్సీ ద్వారా నిర్వహించే గ్రూప్ 1, 2, 3, 4 సర్వీసు ఉద్యోగాలకు పోటీ పరీక్షల్ని పాత పద్ధతిలోనే నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో వివిధ నిరుద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. గ్రూప్ 1లో 18శాఖలు కలిపి 800 పోస్టుల్ని భర్తీ చేయాలని కోరింది. సోమవారం హైదరాబాద్‌లో లేక్‌వ్యూ అతిథి గృహంలో ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి తమ డిమాండ్లను వినిపించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య పత్రిక ప్రకటన విడుదల చేశారు. 10వేల ఉద్యోగాల భర్తీకి మంత్రివర్గం నిర్ణయం తీసుకొందనీ, మిగిలిన ఉద్యోగాలు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.